# ప్రతిభావంతులకు పురస్కారాలు

## చిత్రలేఖనం పోటీ విజేతలు వీరే..

**రేపల్లె, న్యూస్‌టుడే:** స్థానిక ఎంసీఏలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీ విజేతలకు గురువారం బహుమతులు పంపిణీ చేశారు. సీనియర్ల విభాగంలో ప్రథమ బహుమతి ఎస్ఎస్ఎం పాఠశాల విద్యార్థి జి.శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి రామకృష్ణ పబ్లిక్ పాఠశాల విద్యార్థి వి.రాజేష్, తృతీయ నారాయణ స్కూల్ విద్యార్థి జె.నాగసాయి కైవసం చేసుకున్నారు. జూనియర్స్‌లో భాష్యం స్కూల్ విద్యార్థి జె.విష్ణువర్ధన్, ద్వితీయ రామకృష్ణ విద్యార్థి వైస్నేహిత్‌శ్రీసాయి, తృతీయ ఎస్ఎస్ఎం విద్యార్థి జి.పూజిత, సబ్ జూనియర్స్ విభాగంలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రథమ ఎ.శాంతిశ్రీ, తృతీయ కె.రమ్యశ్రీ సాధించారు. ద్వితీయ బహుమతిని శ్రీపొట్టిశ్రీరాములు పురపాలక పాఠశాల విద్యార్థిని పి.యామిని కైవసం చేసుకుంది. కమిషనర్ పి.జె.సంపత్‌కుమార్, ఎంసీఏ ప్రతినిధులు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, డాక్టర్ వాసుదేవరావు, రత్నాకర్, సుబ్రహ్మణ్యం, నటరాజ్, జి.బాపారావు, కేవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు